విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 27 అక్టోబరు 2025 8 పేజీలు

మొంథా తుఫాన్

దూసుకొస్తోంది..

- అల్లకల్లోలంగా సముద్రం
- జిల్లా అధికారులు రెడ్ అలర్ట్
- జిల్లాకు స్పెషల్ ఆఫీసర్ నియామకం
- వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు ఆదేశాలు
- 18 తీర ప్రాంత గ్రామాలపై ప్రత్యేక ఫోకస్
- అధికారులు స్థానికంగా ఉండాలని ఆదేశాలు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- జిల్లా అధికారులతో తుఫాన్‌పై సమీక్షించిన స్పెషల్ అధికారి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో వాతావరణశాఖ అధికారులను అలర్ట్ చేసింది. మొంథా నామకరణంతో ఏర్పడిన తుఫాన్ ప్రభావం ఈ నెల 27,28,29 మూడు రోజుల పాటు జిల్లాపై తీవ్ర ప్రభావం చూపనున్న నేపథ్యంలో అధికారులు అలర్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ముఖ్య కార్యదర్శిని జిల్లాకు స్పెషల్ అధికారిగా నియమించారు. ఆదివారం మధ్యాహ్నంకు ఒంగోలు చేరుకున్నారు. వెనువెంటనే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వాతావరణ విపత్తుల శాఖ ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ ప్రభావంపై సమీక్షించారు. జిల్లాలో తుఫాన్ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజుల పాటు పాఠశాలకు సెలవు ప్రకటించారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి తీర ప్రాంతాల్లోని మత్స్యకారుల గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధికారులు స్థానికంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రాలకు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు మిగతా 2 లో ...

నేడు గ్రీవెన్స్ సెల్ రద్దు

3 రోజులు పాఠశాలలకు సెలవు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మొంథా తుఫాన్ దృష్ట్యా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ పి.రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిమిత్తం ఒంగోలుకు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

మూడు రోజులు పాఠశాలలకు సెలవులు :

మొంథా తుఫాన్ నేపథ్యంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

స్వాములకు సముద్రం స్నానం బంద్

వాతావరణ శాఖ జారీ చేసిన మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రకాశం జిల్లాకి కూడా తుఫాను ప్రభావం ఉండటంతో కార్తీకమాస పవిత్ర స్నానాలు ఆచరించే భక్తులు నేడు కార్తీక సోమవారానికి సముద్ర తీర ప్రాంతాలైన కొత్తపట్నం, మడనూరు, ఈతముక్కల, పాకల, ఊళ్ళపాలెం మరియు కనపర్తి బీచ్ లలో సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో దయచేసి సముద్ర స్నానాలకి రావద్దని తెలిపారు.

సముద్ర తీరాలకు

ప్రవేశం లేదు

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ప్రజలకు భద్రత కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ ఇచిన తుఫాన్ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని ఆదివారం జిల్లా పరిధిలోని సముద్రతీర ప్రవేశ మార్గాలను జిల్లా పోలీస్ అధికారులు మూసివేశారు. ఫ్లెక్సీల ఏర్పాటు చేసి తుఫాను కారణంగా తాత్కాలికంగా తీరాలు మూసివేయబడినట్టు ప్రజలకు తెలియజేశారు.లైఫ్ బాయ్,లైఫ్ జాకెట్,రోప్,కట్టర్,జెసిబి,క్రేన్, ట్రాక్టర్ లను జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలో సిద్ధంగా ఉంచారు. గాలుల తీవ్రత వల్ల హోర్డింగ్స్ పడిపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యలలో భాగంగా గ్రామ పంచాయతి, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలను మిగతా 2 లో ...

తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులు

సిద్ధంగా ఉండాలి

ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్దంగా ఉండాలని ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కమ్యాండ్ కంట్రోల్ రూమ్‌లో మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావనతో కలసి మోంతా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో తీసుకున్న ముందస్తు చర్యలు గురించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ వివరించారు. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాపట్ల జిల్లాకు సంబంధించి జిల్లా కలెక్టర్ తుఫాను ఎదుర్కొనడానికి జిల్లా కలెక్టర్ మంచి ప్రణాళికలను సిద్ధం చేసి ఉన్నారని తెలిపారు.తుఫాన్ ఏ సమయంలో ఎలా మారుతుందో తెలియదని దానికి తగ్గట్టుగా అధికారులందరూ సిద్ధంగా ఉండి జిల్లాలో జీరో ఆస్తి ప్రాణనష్టం జరగకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు.రిలీఫ్ సెంటర్లో ఉన్న ప్రత్యేక అధికారులు ఇన్చార్జులు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు. కమ్యూనికేషన్ కోసం సెల్ ఫోన్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.కొన్ని గ్రామాలలో పెద్ద పెద్ద చెట్లు ఉంటాయని భారీగా ఈదురుగాల వల్ల చెట్లు పడిపోయే అవకాశం ఉందని ఆ చెట్ల కింద ఉన్న గృహాల్లోనే ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించాలన్నారు.జిల్లా రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని అధికారులు ప్రజలకు తెలియజేయలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు,డి యం అండ్ హెచ్ ఓ,డాక్టర్ విజయమ్మ,డి ఈ ఓ.పురుషోత్తం, డ్వామా పిడి విజయలక్ష్మి, జీ.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ యశ్వంత్, డి.ఎల్.డి.ఓ విజయలక్ష్మి మహిళా సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి పాల్గొన్నారు.

అధికారులను అప్రమత్తం చేసిన సీఎం

టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం వలన ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అన్నీ జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి... తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు. మరోవైపు పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈసారి మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని... ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పిడి మాధురి పాల్గొన్నారు.

సూర్యలంక బీచ్‌కు యాత్రికుల రాకపోకలు పూర్తిగా నిలిపివేత

నిర్మానుష్యంగా మారిన సూర్యలంక బీచ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పరిధిలోని బీచ్‌లన్నిటిని తాత్కాలికంగా మూసివేశారు. సూర్యలంక బీచ్‌కు వస్తున్న యాత్రికులను బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు సూర్యలంక బీచ్‌కు యాత్రికుల రాకపోకలు పూర్తిగా నిలిపివేత నిలిపివేసినట్లు తెలిపారు. రాబోయే మొంథా తుఫాన్ దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సముద్ర తీర ప్రాంతాల్లో భద్రతా చర్యల దృష్ట్యా రేపటి నుంచి బీచ్‌కి వచ్చే భక్తులు, సందర్శకులు, యాత్రికుల యొక్క రాకపోకలు పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ఆయన ఒకప్రకటనలో వెల్లడించారు. మొంథా తుఫాన్‌పై జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం ఉన్నారని భక్తులు,యాత్రికులు,సందర్శకులు పోలీసు వారికి పూర్తిగా సహకరించవలసిందిగా కోరారు.

27,28,29 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేటు
అన్ని విద్య సంస్థలకు సెలవులు

- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 27 నుండి 29 వరకు జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, అంగన్వాడీ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 27,28,29 మూడు రోజులు సెలవులు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

మండలంలో యూరియా నిల్వలు పుష్కలం

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు,ప్రైవేట్ డీలర్ల వద్ద 225 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామినేని లావణ్య తెలిపారు. ఆదివారం ఆమె మండలంలోని కోలలపూడి గ్రామ సొసైటీ,ప్రైవేటు డీలర్ల వద్ద గల యూరియా నిల్వలను పరిశీలించి మండలంలోని ప్రైవేట్ డీలర్లతో వీడియోకాల్ ద్వారా మాట్లాడారు. కోలలపూడి సొసైటీకి ఈనెల 20వ తేదీ 25 టన్నుల యూరియా వచ్చిందని ప్రైవేట్ డీలర్లతో సహా ఎవరైనా యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ వారంలో డిఏపి రైతు సేవా కేంద్రాలకు,సొసైటీలకు రానున్నట్లు ఆమె తెలిపారు.

సురేష్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలో గత 24 సంవత్సరాలుగా విద్యా,సేవా రంగాలలో శ్రీభార్గవి హై స్కూల్ డైరెక్టర్ పివి సురేష్ చేస్తున్న సేవలు అభినందనీయమని గుంటూరు కృష్ణా జిల్లాల ఎక్స్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో నేషనల్ ఏపీజే అబ్దుల్ కలాం 2025 అవార్డు ప్రధాన ఉత్సవ సభలో లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవార్డు ప్రధాన ఉత్సవ సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగంతో పాటుగా సుమారు 15 సంవత్సరాల పాటు జర్నలిస్టుగా పనిచేసిన సురేష్ సేవలు మరువలేనివి అన్నారు. సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ రానున్న కాలంలో సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. జన విజ్ఞాన వేదిక ప్రెసిడెంట్ వి.లక్ష్మణ రెడ్డి,ఎస్‌పిఎల్‌టిఓ టీచర్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రెసిడెంట్ పి.నాగయ్య అప్పుమ వైస్ ప్రెసిడెంట్ మస్తాన్ రావు,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కాటూరి వెంకటేశ్వరరావు,అప్ప స్టేట్ ట్రెజరర్ చెరుకూరి శ్రీహరి పూలమాలలు మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు అందుకున్న పోలీసురావు

విశాలాంధ్ర - కర్లపాలెం : ఉపాధ్యాయ వృత్తిలో గత 29 సంవత్సరాల నుంచి విద్యాభివృద్ధిలోను గత 14 సంవత్సరాల నుంచి సామాజిక సేవలోను కృషిచేసిన ఇనకొల్లు పోలీస్‌రావు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు మాజీ గుంటూరు,కృష్ణ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు చేతులపై అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ చేస్తున్న సామాజిక సేవను,పాఠశాల అభివృద్ధి చేసినందుకు గాను ఈ అవార్డును అందించారు అని తెలిపారు. ఈ సందర్భంగా కర్లపాలెంలో ఉన్న మండల ప్రముఖులు ఆయనను అభినందించారు.

సముద్ర తీరాలకు ప్రవేశం లేదు

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్ అధికారులు కలిసి తుఫాను పరిస్థితులు గురించి వివరించి సురక్షిత ప్రాంతాలకు లేదా ప్రభుత్వం సూచించే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచిస్తున్నారు. అదేవిధంగా వాగులు,కాలువలు,నదులు ఉప్పొంగి ప్రవహించినప్పుడు కరకట్టలు తెగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈదురుగాలులతో స్తంభాలు,చెట్లు విరిగి పడితే రహదారి మార్గాలను క్లియర్ చేసి, ట్రాఫిక్ సవ్యంగా కొనసాగించేందుకు డోజర్లు, జెసిబిలు, క్రేన్‌లు,కట్టర్లు సిద్ధంగా ఉంచారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడానికి హ్యాండ్ మైకులు సిద్ధం చేసుకున్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖను జిల్లా ఎస్పీ సంసిద్ధం చేశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ నుండి తక్షణ సహాయం పొందేందుకు కమాండ్ కంట్రోల్ నంబర్ 8333813228ను ఏర్పాటు చేశారు.

దూసుకొస్తోంది..

(మొదటిపేజీ తరువాయి)

అప్రమత్తంగా ఉండి మొంథా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ మీడియాతో మాట్లాడుతూ, 'మొంథా' తుఫాన్ ముప్పు ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉందన్నారు. 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాకు ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు ప్రకాశం జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేయడానికి ఈ రోజు ఒంగోలుకు రావడం జరిగిందన్నారు. తుఫాన్ నేపథ్యంలో చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఆల్ కీ డిపార్ట్మెంట్స్ అధికారులతో సమీక్షించి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ 'మొంథా' తుఫాన్ 28వ తేదీ రాత్రి మచిలీపట్నం - కాకినాడ మధ్యన తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా అని తెలిపారు. మత్స్యకారులు ఎవరైనా చేపల వేటకు సముద్రంలోకి వెళ్ళారా లేదా అని సమీక్షించుకోవడం జరిగిందని, జిల్లాలో ఎవరు సముద్రంలోనికి వెళ్లలేదని అందరు సురక్షితంగా ఉన్నారని అధికారులు చెప్పడం జరిగిందని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు, అధికారులు చెప్పేవరకు మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి వెళ్లరాదని చెప్పడం జరిగిందన్నారు. సముద్ర తీర ప్రాంత మండలాల్లోని 18 గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అన్నీ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఆప్రాంతంలోని వృద్ధులు, గర్భిణీ స్త్రీల పై ప్రత్యేక దృష్టి సారించి వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో వున్న చెరువులు, రిజర్వాయర్స్ పరిస్థితిపై సమీక్షించుకోవడం జరిగిందని, ఎక్కడైతే ఓవర్ ఫ్లో అవుతున్న ట్యాంక్స్, చెరువులపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, విద్య, తదితర ముఖ్యమైన శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సంబంధిత శాఖల సిబ్బందితో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్నీ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ గంట గంటకు సమాచారం తీసుకుంటూ ఏదైనా సంఘటన జరిగితే తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా యంత్రాంగం మొంథా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉందని తెలిపారు. తొలుత మొంథా తుఫాన్ నేపథ్యంలో తుఫాన్ కు ముందు, తుఫన్ సమయంలో తుఫాన్ తరువాత శాఖల వారీగా చేపట్టవలసిన చర్యలపై రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ప్రత్యేక అధికారికి సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో వాక్‌థాన్

విశాలాంధ్ర - కర్లపాలెం : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ గుంటూరు వారు సంయుక్తంగా ఆదివారం వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించారు.పాత సందాయపాలెం నుండి కర్లపాలెంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు జరిగిన వాక్‌థాన్‌లో సుమారు 500 మంది వరకు విద్యార్థులు, పోలీసులు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అందరూ ఉత్సాహంగా పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వాక్‌థాన్ నిర్వహించారు. ఏఆర్ డీఎస్పీ విజయ సారధి మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ,ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం కలిసి సంయుక్తంగా వాక్‌థాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వాక్‌థాన్ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి 100 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారన్నారు.కర్లపాలెం హైస్కూల్,భార్గవి పబ్లిక్ స్కూల్,హైవిండ్స్ పబ్లిక్ స్కూల్, చింతలపాలెం హైస్కూల్,ప్యార్లీ జడ్పీ హైస్కూల్,ఎం.వి రాజుపాలెం జడ్పీ హైస్కూల్ల నుండి సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను తెలుపుతూ,పోలీస్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేస్తూ వాక్‌థాన్ నిర్వహించారని తెలిపారు.కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆస్టర్ రమేష్ వైద్యులు సిపిఆర్ యొక్క ప్రాముఖ్యత,అది చేసే విధానం గురించి వివరించి కొందరు పోలీస్ సిబ్బంది, విద్యార్థుల చేత సిపిఆర్ చేపించడం జరిగిందని తెలిపారు. ఆస్టర్ రమేష్ వైద్యుల నేతృత్వంలో నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమం పోలీస్ శాఖకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బాపట్ల మానవతా సంస్థ,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తనుగుంట్ల వెంకట సుబ్బయ్య ఎంతో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్,కర్లపాలెం ఎస్సై రవీంద్ర,ఆస్టర్ రమేష్ హాస్పిటల్ తరపున చీఫ్ డాక్టర్ భరత్,డాక్టర్ సురేష్,దాసరి అనూష,ట్రెజరర్ తనుగుంట్ల లలితబాబు,సెక్రటరీ పరమం పాల్గొన్నారు.

మొంథా తుఫాన్‌తో అప్రమత్తం

విశాలాంధ్ర -తాళ్లూరు: వాతావరణ శాఖ మొంథా తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో ముందస్తుగా క్షేత్ర స్థాయి అధికారులను అప్రమత్తం చేసే నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి కుమార్ మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ రమణా రావు, ఎంపీడీఓ అజిత, వ్యవసాయాధికారి ప్రసాదరావు, మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య తదితరులు పాల్గొని చర్చించారు. మండలంలో రోడ్డు రహదారి మార్గాల్లో వాగుల పరిస్థితి, చెరువుల పరిస్థితిపై చర్చించారు. తాళ్లూరు- విఠలాపురం మధ్య ఉన్న దోర్నపు వాగు చప్టాను పరిశీలించారు. వాగు ప్రస్తుత పరిస్థితి వాగు పొంగితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులతో చర్చించారు. మండల వ్యవసాయాధికారి ప్రసాద రావు ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి కుమార్ ఎంపీడీఓ కార్యాలయంలో మండల క్షేత్ర స్థాయి అధికారులతో సమావేశమై పరిస్థితులపై చర్చించారు. ఈనేపథ్యంలో తాళ్లూరులో గత ఐదు రోజుల నుండి తాగు నీరు రావటం లేదన్న సమాచారంతో ఆర్ డబ్ల్యు ఎస్ ఎఈ వలి కి ఫోన్ చేసి సమావేశానికి ఎందు రాలేదని ప్రశ్నించారు. మండల కేంద్రానికి మంచి నీరు గత వారం రోజులుగా రావటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి ఎమి చేస్తున్నావు అని అడిగారు. సోమవారం ఉదయం సమావేశానికి వచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు.

సామాజిక కార్యక్రమాల విస్తరణ

విశాలాంధ్ర - గిద్దలూరు : సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు మానవత సేవా సంస్థ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి తెలిపారు. పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సంస్థ చేయవలసిన సామాజిక కార్యక్రమాలను అధ్యక్షులు యం. సత్యనారాయణరెడ్డి సభ్యులకు వివరించారు. సభ్యత్వం అత్యధికంగా నమోదు చేసిన విశ్వనాథ్‌ను సన్మానించారు. సూర్య విద్యా నికేతన్ పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మానంద రెడ్డి తన సొంత నిధులతో మైక్ సెట్‌ను సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు బ్రహ్మానంద రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు గంజి వీరయ్య, చైర్మన్ శివారెడ్డి , కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, జిల్లా సభ్యులు ఏసేబు, సోషల్ మీడియా కన్వీనర్ పిచ్చయ్య, వివిధ విభాగాల కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాహిత సేవకు గుర్తింపు

విశాలాంధ్ర - గిద్దలూరు : ప్రజాహిత కార్యక్రమాలకు గుర్తింపుని ఇవ్వడం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య నాయకులు వాసవి క్లబ్ సెంబర్లకు సన్మాన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు స్వర్గీయ కల్వకుంట్ల చంద్రసేన గుప్త ఎలాంటి ఆలోచనతో వాసవి క్లబ్‌ను 1961లో స్థాపించి అదే ఆలోచనను కొనసాగిస్తూ.. వార్షిక కార్యక్రమాల సూచికతో పాటు విశేషమైన 65 అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వాటన్నింటినీ మరియు సామాజిక బాధ్యతతో సమాజంలో జరుగుతున్న సంఘటనలను వార్తల రూపంలో ప్రజల మధ్యకు తీసుకువెళ్లే ఆర్యవైశ్య పాత్రికేయులను సత్కరించుకోవడం మా బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వాసవి క్లబ్స్ ద్వారా ఈ సంవత్సర కాలంగా జరిగిన కార్యక్రమాలను వివరించారు.కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా కలం యోధులకు మెమెంటో, ప్రశంసాపత్రం మరియు కానుకను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ సి.ఎస్. కుమార్, సెంథిల్ కుమార్, వంకదర వాసుదేవ రావు, యదా నాగేశ్వరరావు, సుజాత రమేష్, బోడా సూర్య ప్రకాష్ రావు, శిద్దా సూర్యప్రకాష్, తదితర వాసవి క్లబ్స్ అధికారులు పాల్గొన్నారు. మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ అవార్డు ను అందజేసిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పోరేషన్ చైర్మన్ డూండి రాకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

కల్తీ మద్యం నియంత్రణ ప్రభుత్వం లక్ష్యం

గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కల్తీ మద్యం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ అన్నారు. కల్తీ మద్యం ఘటనలను పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడానికి ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్పు తీసుకొచ్చిందన్నారు. ఏ స్థాయిలో వ్యక్తులైనా కల్తీ మద్యాన్ని ప్రోత్సహించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి యర్రగొండపాలెంలోని పుల్లలచెరువు రోడ్ లోని మద్యం దుకాణాన్ని సందర్శించి యాప్ గురించి అవగాహన కల్పించారు. లైసెన్సుదారులు సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయిస్తున్నారా? యాప్లో వివరాలు నమోదవుతున్నాయా లేదా అని పరిశీలించారు. మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులకు యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వెంగల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సువార్త పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డి.ఈశ్వర ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామాలలో చెరువులకు ఎంత మేర నీరు చేరే అవకాశం ఉందని గమనించాలి. గ్రామాలలో విద్యుత్ స్తంభాలు తీగలు డ్యామేజీ ఉన్నాయా లేవో చూసుకుని, ట్రాక్టర్లు జెసిపి ఓనర్లతో మాట్లాడి వారిని సిద్ధపరుచుకోవాలని, సూచించారు. చెట్లు రోడ్లకు అడ్డుపడితే రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూసుకొని, పూరీలలో నివాసం ఉండే వారిని ప్రభుత్వ పాఠశాలలకు చేర్చి వారికి వసతి సౌకర్యం కల్పించాలని, వారు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆవుల సురేష్ పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.

గంగా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగాభవాని అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజారు ప్రకాశ రావు, కామేశ్వర శర్మ, బాల రాజు, విజయలక్ష్మిల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఈఓ వాసు బాబు, ఆర్ ఏ ప్రసాద్ భక్తులకు కావలసిన సౌకర్యాలను పర్యవేక్షించారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ రద్దుకు

కోటి సంతకాలు సేకరణ

విశాలాంధ్ర- కురిచేడు : చంద్రబాబు కుట్రలకు కోటి సంతకాలతోనే సరైన గుణపాఠం చెప్పాలని మండలంలోని దేకనకొండ వైసీపీ నాయకులు సోమవరపు ఏసు బాబు అధ్యక్షతన ఆదివారం సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కారణంగా సామాన్య మధ్యతరగతి ప్రజలు వైద్య విద్య భారం కావటమే కాకుండా వైద్యం కూడ అందే పరిస్థితులు ఉండవన్నారు. పేదవాడు వైద్యం అందక మరణిస్తే కూటమి బినామీ నాయకులు కోట్లు గడించే కుట్రలకు చంద్రబాబు తెరలేపుతున్నారని విమర్శించారు.గ్రామ గ్రామాన విద్యార్థులు నిరుద్యోగులు, విద్యావేత్తలు సామాజిక వర్గాల నాయకులు చైతన్య వంతులై ఈ ధారుణా కార్యక్రమాన్ని అడ్డగించేందుకు కోటి సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్ యర్రగుంట్ల లింగయ్య, సోమవరపు చిన్న పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : మొంథా తుఫాన్ పొంచివున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ పి భాస్కర్ బాబు మండల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. మొంథా తుఫాన్‌గా మారి ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపనుందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేయడంతో మండల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ, పశు నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో మొంథా తుఫాన్ తీవ్ర తుఫాన్‌గా మారి తీరం దాటనుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి స్పెషల్ అధికారులను నియమిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం ఇరిగేషన్ చెరువులను ఆయన పరిశీలించారు.

ఆర్‌టీజీఎస్ భవన నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పాత రిమ్స్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఆర్.టి.జి.ఎస్. (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) భవనాన్ని ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి పరిశీలించారు. జరుగుచున్న పనుల వివరాలు, ఎప్పటికి పూర్తి అవుతాయి వివరాలను సంబంధిత నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యు అధికారి పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఒంగోలు డివిజనల్ పోటీల్లో 11 మంది ఆలకూరపాడు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-టంగుటూరు : డి.ఆర్.ఆర్. ఎం.మున్సిపల్ హై స్కూల్, ఒంగోలు నందు ఈ నెల 21వ తేదీన జరిగిన స్కూల్ గేమ్స్ ఒంగోలు డివిజనల్ స్థాయి బాల బాలికల వాలీబాల్ అండర్ 14, 17 విభాగాలలో ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 11 మంది ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పోటీలలో అండర్- 17 విభాగంలో బాలురు ఆర్.కార్తికేయ, ఎన్.సాయి వినేష్, బాలికల విభాగంలో పి.సుచరిత, పి.జాస్మిన్, యు. దేదీప్య, అండర్ 14 విభాగంలో బాలురు జి.సాత్విక్, వై.సాత్విక్, బాలికల విభాగంలో ఎస్.కుందన, వి.వందన, కె.జెస్సిక, ఎల్.ప్రవల్లిక ఎంపికయి రేపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈతముక్కల నందు జరుగు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల పిడి పి.వెంకట్రావు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు టి.అన్నపూర్ణ, పి.రాజ సులోచన, ఎన్.నిర్మల, ఎం.చెన్నయ్య, ఎ.విజయలక్ష్మి, బి.అరుణ కుమారి, పి.సుబ్బారావు, డి.బి.భూషణ్ రెడ్డి మరియు ఎస్.ఎం.సి చైర్మన్ సి.హెచ్ పున్నయ్య చౌదరి అభినందించారు.

గ్రంథాలయంలో చదవడం నాకిష్టం

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంథాలయం ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను తీసుకొని చదివి విజ్ఞానాన్ని సంపాదించుకున్నారు. పిల్లలతో పాటు పెద్దలు కూడా వచ్చి తమకు నచ్చిన పుస్తకాలను చదివారు. గ్రామంలో ఉన్న ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి ఆదివారం నిర్వహించే చదవడం నా కిష్టం కార్యక్రమానికి పంపించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధన రాజు కోరారు.

విలపిస్తోన్న రైతన్న



విశాలాంధ్ర -కంభం : తుపాను ప్రభావంతో ఇటీవల గత ఐదు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి పట్టణంలోని పలు వీధులు జలమయ మయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తల్లడిల్లి పోయారు. అధికారులు రోడ్లు వేశారే గాని సైడు కాలువలు నిర్లక్ష్యం చేయడంతో ప్రజలకు ఇలాంటి ఇపత్కర పరిస్థితులలో జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చగలరని బాధితులు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని బాధితులు పేర్కొంటున్నారు.

పంటనష్టాలు : పలు గ్రామాల్లో రైతులు వేసిన పంటలు దెబ్బతిని రైతన్న బోరున విలపిస్తున్నారు. రైతులకు జరిగిన పంటనష్టాన్ని అంచనావేసి నష్టపరిహార మార్గం చూడాలని రైతులు వేడుకుంటున్నారు. రావిపాడు గ్రామం లో వేసిన పత్తి ,మినుములు,మొక్కజొన్న ,మిరప తుఫాను ప్రభావంతో నీరు చేరి పంటలు దెబ్బతిన్నాయి.పంట చేతికి వచ్చే సమయానికి తుఫాను ప్రభావం తో నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గిద్దలూరు : అధికారులు అప్రమత్తంగా ఉండి తుఫాన్ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని గిద్దలూరు తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి కోరారు. తుఫానుపై ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు వారికియబడిన డ్యూటీలో కచ్చితంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. డ్యూటీ సమయంలో గైహాజరు అయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన చర్చించారు. ప్రజలు తుపాన్ టైం లో బయటికి వెళ్లకుండా చెట్ల కింద ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణబాబు సీఐ సురేష్ పెద్ద శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచ్

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని చింతగుంపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ సర్పంచ దుంపా సంపూర్ణ ఆమె అనుచరులు మరో 25 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు టీడీపీలో చేరారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ లో ఆదివారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ అధ్యక్ష, సెక్రటరీ, ట్రెజరర్లు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదిలి సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పెరికే జ్ఞాన సుందర్రావు, సెక్రెటరీ గౌడ్ పేరు కిషోర్ కుమార్, ట్రెజరర్ మంగళ్ నవీన్ మార్క్‌లు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సంఘ కాపరి రెవరెండ్ టి.జాన్ విక్టర్ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘానికి సంబంధించిన రికార్డులను పాస్టర్ జాన్ విక్టర్ వారికి స్వాధీనం చేశారు. తొలుత మాజీ అధ్యక్షులు జి వసంత కుమార్ అధ్యక్ష సెక్రెటరీ ట్రెజరర్ పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా చర్చి అధ్యక్షుడు జ్ఞాన సుందర్రావు సెక్రెటరీ కిషోర్ కుమార్, ట్రెజరర్ నవీన్ మార్క్ లకు సంఘ సభ్యులు, సంఘస్తులు పెద్దలు మహిళలు అభినందనలు తెలిపారు.

తుపానుపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర - గిద్దలూరు : సోమ మంగళ బుధవారాల్లో తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆయన టెలిఫోన్‌లో అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అయన మాట్లాడుతూ ప్రస్తుతం సగిలేరు నీళ్లు పారుతున్నందున తుపాను వస్తే అందుకు తగ్గ ఏర్పాట్లను చూడాలని ఆయన కోరారు. గతంలో సగిలేరు పైన నీరు ప్రవహించిందని ఒక బాలిక మృతి చెందింది అన్నారు. అటువంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు కింది స్థాయి అధికారులను ఉంచాలని కోరారు. అవసరమైతే ప్రొక్ లైనర్లు ట్రాక్టర్ లో సిమెంటు సంచులను ఇసుక తో నింపి సిద్ధం చేసుకుని ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. బేస్తవారిపేట మండలంలోని గల్లిజెరగుళ్ల పొక్లైనర్ ఉంటే ప్రమాదం తగ్గించడానికి అవకాశం ఉండేదని ఆయన అధికారులకు తెలిపారు. సగిలేరు గుండ్లకమ్మ ఉధృతంగా ప్రవహించే అవకాశాలున్నాయని అన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీలో ప్రమాదపరతంగా సగిలేరు అవకాశముంటే దానికి తగ్గ ఏర్పాట్లను చూడాలని కమిషనర్ రమణ బాబును ఆదేశించారు. ఎర్ర పాలెం దగ్గర గుండ్లకమ్మ ప్రవాహం ఎక్కువ ఉంటుందని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. కంభం లో నీరు టౌన్ లోనికి రాకుండా ఉండేందుకు కాలువలను కంపచెట్లను తొలగించాలని డీఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఇరిగేషన్ రెవిన్యూ ఎంపీడీవో తదితర శాఖ అధికారులతో ఆయన మాట్లాడి తుఫాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

సహాయ కార్యక్రమాల్లో వైసీపీ నేతలు ముందుండాలి

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తుఫాను తీవ్రత దృష్ట్యా ప్రజలందరికీ వైసీపీ పార్టీ శ్రేణులు అందుబాటులో ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ వైసీపీ బాపట్ల ఇంచార్జ్ కోన రఘుపతి ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన బాపట్ల నియోజకవర్గ పరిధిలోని మండలాలు,పట్టణ అధ్యక్షులు,సముద్రతీర గ్రామాల్లో ఉన్న వైసీపీ నాయకులతో ఆయన ఫోన్లో మాట్లాడారు.ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ అందజేస్తున్న సూచనలు గమనిస్తూ ప్రజలకు తుఫాను తీవ్రత తగ్గే వరకు అందుబాటులో ఉండాలన్నారు.ప్రాణ నష్టం జరగకుండా అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలందరికీ వాతావరణ శాఖ అందించి హెచ్చరికలను తెలియజేయాలన్నారు.ఎటువంటి పుకార్లు వ్యాప్తి చెందకుండా జిల్లా కలెక్టర్ అందించే ఆదేశాలను నిత్యం ప్రజలకు చేరవేసి వారిని అప్రమత్తం చేయాలన్నారు.అనంతరం ఆయన పలు గ్రామాల పార్టీ నాయకులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం తీసుకోవలసిన చర్యలను ఆయన పార్టీ శ్రేణులకు వివరించారు.పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.

ఘనంగా విరాధ్య పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నంలో ప్రముఖ బంగారం వ్యాపారి తూనుగుంట్ల సుమన్-సతీమణి సౌజన్య దంపతుల కుమార్తె విరాధ్య మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా నిజాంపట్నం మండల ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల,హరనాథ్ బాబు పాల్గొని చిన్నారి విరాధ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారి విరాధ్య ఆరోగ్యంగా, ఆనందంగా ఎదిగి మరెన్నో పుట్టినరోజులను సంతోషంగా జరుపుకోవాలని ఆశీర్వదించారు. అదనంగా, ఆర్యవైశ్య పెద్దలు, మహిళలు, వ్యాపార వేత్తలు, ప్రముఖులు, స్నేహితులు, బంధువులు ఈ వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని సంగుపాలెం కోడూరు గ్రామ పరిధిలోని బహిరంగ ప్రదేశాలలో చందోలు ఎస్సై వెంకట శివకుమార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకట శివకుమార్‌ను ఆదివారం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు.నేరాల నియంత్రణకు తమ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలని ఆమె చెప్పారు.ఎస్సై మాట్లాడుతూ త్వరలో మిగతా గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు అవుతాయని తెలిపారు.సీసీ కెమెరాలు భద్రత,రియల్ టైమ్ పర్యవేక్షణ, సంఘటన రికార్డింగ్ ద్వారా నేరాలను నివారించడంలో,దొంగతనాలను ఆపడంలో, ప్రమాదాల సమయంలో సాక్ష్యాలను అందించడంలో ఉపయోగపడతాయనీ చెప్పారు.ఆధునిక కెమెరాలు చీకటిలో కూడా పనిచేస్తాయి, 24/7 పర్యవేక్షణ అందిస్తాయనీ చెప్పారు. గ్రామస్తులు చట్టాన్ని గౌరవించి భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారులతో స్పెషల్ ఆఫీసర్ సమావేశం

విశాలాంధ్ర - చిన్నగంజాం : ఎంపీడీఓ కార్యాలయంలో తుఫాన్ సందర్భంగా చిన్నగంజాం మండల స్పెషల్ ఆఫీస్ ప్రశాంత్ ఆదివారం మండల స్థాయి అధికారులు,సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఈనెల 29వరకు అందరూ వారికి కేటాయించిన డ్యూటీలలో ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని ఎక్కడైనా ఇళ్లలో నీరు వచ్చినచో వారిని రిలీఫ్ సెంటర్‌కి తరలించి వారికి భోజనాలు వసతి ఏర్పాటు చేయాలని ప్రజలకు తుఫాన్ పరిస్థితులలో తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల అవేర్నెస్ కలిగించాలని చెప్పారు.ఈ సమావేశంలో మండల తహసీల్దార్ ప్రభాకరరావు,ఎంపీడీఓ,పంచాయతీరాజ్ ఏఈ,ఏపీఎం ఇతర అధికారులు,పంచాయతీ సెక్రటరీలు,విఆర్ఓలు పాల్గొన్నారు.

క్రీడాకారునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎన్.ఆర్.అండ్.పీ.ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఈపురుపాలెం, వీవర్స్ కాలనీకి చెందిన క్రీడా కారుడు అడిగోపుల సాంబశివరావుకు వాకింగ్ సభ్యులు రూ. 5500 ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారుడు చెన్నైలో 2025 నవంబర్ 5 నుండి 11 వరకు జరిగే 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలలో 100 మీ.లు,200 మీ.లు పరుగు పందెంలో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.విజేతగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,వారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, సదా శివన్నారాయణ, బిఎస్ రవి, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలకు బ్లీచింగ్ సిద్ధం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తుఫాన్ నేపథ్యంలో గ్రామాలలో తీసుకోవాల్సిన పారిశుద్ధ్య కార్యక్రమాలకు అవసరమైన బ్లీచింగ్ సిద్ధం చేసినట్లు బాపట్ల ఆర్డీఓ గ్లోరియా చెప్పారు.బాపట్ల మండలం నందిరాజుతోటలో ఆదివారం ఆమె పర్యటించారు.అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలకు అవసరమైన బ్లీచింగ్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి పంచాయతీకి బ్లీచింగ్ సున్నం బస్తాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,రెవిన్యూ అధికారులు ఉన్నారు.

మండల టీడీపీ అధ్యక్షునిగా మురళీమోహన్‌దాస్

విశాలాంధ్ర - అద్దంకి : తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా ఆదివారం అద్దంకి టీడీపీ కార్యాలయంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షునిగా చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన మానం మురళీమోహన్‌దాస్‌ను ఉపాధ్యక్షుడిగా గాలం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా గోగులమూడి రాజశేఖర్‌తో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపిక కాబడిన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పార్టీకి ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

తీరప్రాంతంలో పోలీసుల గస్తీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని వాడరేవు,రామాపురం సముద్ర తీరాలలో పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. రూరల్ సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో ఎవరూ సముద్రంలోనికి వెళ్ళ రాదన్నారు.తీరప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని,అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్తీక మాసం సందర్భంగా సముద్ర స్నానాలకు వచ్చే భక్తులు అధికారుల సూచనలు పాటించాలని కోరారు.సముద్ర స్నానాలు చేయడానికి అనుమతి లేదని తెలిపారు.తుఫాన్ సమయంలో ఎవరు కూడ బయట తిరగరాదన్నారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పర్చూరు : తుఫాన్ తీవ్రత అధికంగా ఉంటుందని నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. ప్రజలు అవసరాల మేరకు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని, నిత్యవసర సరుకులు సమకూర్చుకోవాలని సూచించారు.తుఫాను నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటారని, అవసరమైతే వారిని సంప్రదించాలని తెలిపారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - అద్దంకి : తుఫాన్ ముందస్తు చర్యలలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తుఫాను సమయంలో పట్టణ ప్రజలు ఎటువంటి సహాయము కొరకైనా 9342929342కు ఫోన్ చేయవచ్చున్నారు.తుఫాను సమయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు కమిషనర్ సూచించారు.

తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - మార్టూరు : అల్పపీడనం భీకర తుఫానుగా మారనున్న నేపథ్యంలో ఉద్యానవన పంటల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి బి.హనుమంతు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్టూరు, బల్లికురవ,సంతమాగులూరు మండలాలలో బొప్పాయి, అరటి,మిర్చి పంటలతో పాటు కూరగాయలు అధికంగా సాగు చేస్తున్నారని అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని భూములలో నీరు నిల్వ ఉండకుండా రైతులు చూసుకోవాలని తెలిపారు.

ఈఓపీఆర్డీగా పదోన్నతి పొందిన కార్యదర్శికి సత్కారం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని చెరుకూరు గ్రామ పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శిగాను, ఇన్చార్జ్ ఈఓపీఆర్డీగా ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించిన కె.సత్యనారాయణ ఈఓపిఆర్డీగా పదోన్నతి పొందారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆదివారం ఎంఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయంలో సత్యనారాయణను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగాను, ఇన్చార్జి ఈఓపిఆర్డీగాను ఇప్పటివరకు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని కార్యదర్శులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్,ఏపీఎం రామకృష్ణ,సీనియర్ సహాయకులు పి.నారాయణరావు,జూనియర్ సహాయకులు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు నరసయ్య,హరిప్రసాద్,ఎం.శ్రీనివాసరావు,మస్తాన్ రావు,వెంకట సుబ్బారావు, కృష్ణమోహన్, కె.రామబ్రహ్మం, పిఆర్ఏఈ శ్రీనివాసరావు,ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షంషుద్దీన్, టిడిపి సీనియర్ నాయకులు మక్కిన శేఖర్‌బాబు,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కొండపల్లి వెంకయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - మార్టూరు : మండలానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు కొండపల్లి వెంకయ్య తమిళనాడు రాష్ట్రంలో శనివారం రాత్రి గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు.రాజుగారిపాలెం గ్రామానికి చెందిన వెంకయ్య షుమారు మూడు దశాబ్దాలుగా ఆయుర్వేద వైద్యంలో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అందుకుగాను అమెరికన్ విజ్ దం పీస్ యూనివర్సిటీ వారు తమిళనాడులోని హోసూర్‌లో శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. వినియోగదారుల ఫోరమ్ బాపట్ల జిల్లా చైర్మన్‌గా, దేశీయ వైద్య సంఘం జిల్లా అధ్యక్షునిగా, సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర అధ్యక్షునిగా సేవలు అందిస్తున్న డాక్టర్ కొండపల్లి వెంకయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయటం పట్ల వలపర్ల నేతాజీ విద్యాసంస్థల చైర్మన్ సయ్యద్ కరిముల్లా అభినందించారు.

జిల్లా ఆర్చరీ పోటీల్లో హోరిజోన్ విద్యార్థుల ప్రతిభ

– రాష్ట్రస్థాయికి ఎంపికైన రాము నవదీప్,జాన్ వెస్లీ

విశాలాంధ్ర – వేటపాలెం : ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో హోరిజోన్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు.పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న రాము నవదీప్,కె.జాన్ వెస్లీ ఇద్దరూ అద్భుతమైన నైపుణ్యం,ఏకాగ్రత ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా హోరిజోన్ పాఠశాల సెక్రటరీ పోగడ దండ రవికుమార్, ఎల్.రాజు, ప్రిన్సిపల్, జాతీయ స్థాయి కోచ్‌లు పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థులకు పూల మాలలు వేసి, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విలువిద్య అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని,ఇది మానసిక ఏకాగ్రత,శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సహనాన్ని పెంపొందించే సమగ్ర సాధన అని,ఆర్చరీ వంటి క్రీడలు విద్యార్థుల ఆలోచనా శక్తిని పదును పెడతాయన్నారు.చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటుకోవడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అత్యవసరమన్నారు.హోరిజోన్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా రంగంలో ప్రోత్సాహం,ఆధునిక శిక్షణ, పరికరాలు, నిపుణుల మార్గదర్శకత్వం అందించబడుతున్నదని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా హోరిజోన్ విద్యార్థులు మరింత ఘనవిజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో హోరిజోన్ విద్యార్థుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని తెలిపారు.క్రమశిక్షణతో జిల్లాలో విద్య,క్రీడా రంగాల్లో హోరిజోన్ పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగిందని,రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళతామన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : ప్రతి సోమవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 27 నుంచి 29వ తారీకు వరకు మొంథా తుఫాను ప్రభావం జిల్లాపై ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నది కావున ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఎవరు సమస్యలకు సంబంధించిన అర్జీలతో జిల్లా కార్యాలయానికి సోమవారం రావద్దని తెలిపారు.

తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : తుఫాను పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఈస్ట్ బాపట్ల ప్రత్యేక అధికారి,హౌసింగ్ ఏఈ ప్రసాదరావు చెప్పారు.ఆదివారం తుఫాను పరిస్థితులపై ఈస్ట్ బాపట్ల సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో కాలువ కట్టలపైన ప్రజలకు సూచనలు అందించాలని అవసరమైతే సంరక్షణ శిబిరాలకు తరలించాలన్నారు.గ్రామాల్లో తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియచేయాలన్నారు.ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం కేంద్రీకృతమైందని అధికారులు వెల్లడించారని ఎల్లుండి రాత్రి తుఫాను తీరం దాటే అవకాశం ఉన్నందున గడిచిన 6 గంటల్లో అది గంటకు 6 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షం ఉంటుందని తెలిపారు.రాబోయే 24 గంటల్లో తుఫానుగా,మంగళవారం ఉదయానికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు.మంగళవారం రాత్రి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందన్నారు.రేపు,ఎల్లుండి భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉంటాయని,అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆరోగ్య శాఖ సన్నద్ధత చర్యలు

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య శాఖ సన్నద్ధత సన్నద్ధత చర్యలు తీసుకున్నట్లుజి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ చెప్పారు.తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో పూర్తి స్థాయి సన్నద్ధత చర్యలు చేపట్టిందన్నారు.తుఫాన్ ప్రభావం ఉండే అవకాశమున్న తీర ప్రాంత మండలాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర చికిత్సా పరికరాలు, ఔషధాలు,పాముకాటు మందులు,ఒఆర్ఎస్ ద్రావణాలు,ప్రథమ చికిత్స సామగ్రి సమృద్ధిగా నిల్వ చేశామన్నారు.అవసరమైతే తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు తక్షణమే తరలించేందుకు మొబైల్ మెడికల్ టీమ్‌లు సిద్ధంగా ఉంచబడ్డాయన్నారు.వ్యాధుల వ్యాప్తి నివారణకు డీసీటీ అన్ని ఆసుపత్రులు 24 గంటలు విధుల్లో ఉండాలని వైద్య అధికారులు ఆదేశించారు.వైద్య సిబ్బంది తుఫాన్ సమయంలో ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.ప్రజలు తుఫాన్ సమయంలో జాగ్రత్తలు

పాటించాలని,వర్షపు నీరు కలిసిన తాగునీటిని వినియోగించరాదని, అనారోగ్య లక్షణాలు కనపడిన వెంటనే పునరావాస కేంద్రాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో కానీ లేక సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేశారు.జిల్లా కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటల పాటు వైద్య సహాయం సమాచారం అందుబాటులో ఉంటుందని కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08643293668 ఫోన్ చేయాలన్నారు.

నిత్యాభిషేక పూజ కార్యక్రమాలు

విశాలాంధ్ర – రేపల్లె : కార్తీక మాస నిత్యాభిషేక పూజ కార్యక్రమాలు ఆదివారానికి 5వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని ఇసుకపల్లి శ్రీభ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములోని స్వామి వారి దర్శనం కోసం వందలాది మంది భక్తులు స్వామి వారి సన్నిధికి చేరుకున్నారు. తెల్లవారుజాము నుండే మహిళలు,స్వాములు,భక్తులు విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కోసం ఎండోమెంట్ అధికారి అపలాచార్యులు, సిబ్బంది, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, పూజారులు,ప్రత్యేక సదుపాయాలు కలుగజేశారు.

రైతులకు ఉద్యాన అధికారి సూచనలు

విశాలాంధ్ర – సంతమాగు లూరు : మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులకు ఆ శాఖ అధికారులు పలు సూచనలు చేశారు.ఆదివారం మార్టూరు డివిజన్ అధికారి బి.హనుమంత్ నాయక్ తమ సిబ్బంది,రైతులతో కలిసి మిర్చి పంటలను పరిశీలించారు. మొంథా ప్రభావం వల్ల రానున్న మూడు రోజులు అధిక వర్షాలు,బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.మార్టూరు, బల్లికురవ,సంతమాగులూరు మండలాల్లో అధికంగా సాగు చేసే పంటలు మిరప, అరటి తోటలపై ముందస్తు చర్యలు గురించి తెలియ జేశారు. అలాగే కూరగాయల పంటలు అన్నీ చివరి దశలో ఉన్నందున రైతులు కోతకు వచ్చిన కూరగాయలను వెంటనే కోసి,మార్కెట్‌కు తరలించుకో వాలని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటల రక్షణతో పాటు అన్నదా తలకు అండగా నిలవాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

అస్వస్థతతో మాజీ సైనికుడు మాధవరావు అస్తమయం బాధాకరం

– రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : చీరాల నియోజకవర్గం ఈపూరు పాలెం గ్రామంలో మాజీ సైనికుడు కొమ్మనబోయిన మాధవరావు అనారోగ్య కారణాలతో మృతి చెందడం బాధాకరమని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు అన్నారు.బాపట్ల,చీరాల అసోసియేషన్ల మాజీ సైనికులతో కలిసి మాధవరావు పార్థీవ దేహంపై జెండాను కప్పి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు,జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీని యర్ మాజీ సైనికులు డి.వెంకటేశ్వర్లు, చీరాల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించవచ్చు

విశాలాంధ్ర-వేమూరు : మద్యం వినియో గదారులు సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించే విషయంపై అవగా హన కలిగి ఉండాలని ఎక్సైజ్ సీఐ రవి తెలియజేశారు.ఆదివారం స్థానిక మద్యం షాపులో సురక్ష యాప్ క్యూఆర్ కోడ్‌పై మద్యం వినియోగదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మద్యం దుకాణం వెలుపల సురక్ష యాప్ క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉంటుందన్నారు. మద్యం వినియోగదారులకు అనుమానం వచ్చినట్లయితే సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించే అవకాశం ఉందన్నారు.ఈ సదవకాశాన్ని మద్యం వినియోగదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు.సురక్ష యాప్ క్యూఆర్ కోడ్‌పై వినియోగదారులకు అవగాహన కలిగించే విధంగా కర పత్రాలు కూడా అందిస్తున్నామని ఆయన వివరించారు.నకిలీ మద్యం,బెల్ట్ దుకాణాలపై ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. మద్యం వినియోగదారులు కల్తీ,నకిలీ మద్యం సేవించి ఆరోగ్యంపాడు చేసుకోవద్దని సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించి అటువంటి వాటికి దూరంగా ఉండాలని వివరించారు. ఎస్సై శ్రీరాం,శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.

ఆటోను ఢీకొన్న కారు..ఒకరికి గాయాలు...

విశాలాంధ్ర – సంతమాగులూరు : పాల క్యాన్లతో వెళ్తున్న అపీ ఆటోను వెనుక నుంచి ఓ కారు ప్రమాదవశాత్తూ ఢీకొట్టిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని కొమ్మాలపాడు గ్రామ శివారులో నామ్ హైవేపై జరిగింది.ఈప్రమాదంలో మహి ళకు గాయాలయ్యాయి.అందిన సమాచారం ప్రకారం అదే మండలంలోని వెల్లలచెరువుకు చెందిన పల్లపాటి శివకృష్ణ భార్య పద్మ ఇద్దరూ ఆటోలో పాల క్యాన్లతో బయలుదేరారు. కొమ్మాలపాడు సమీపానికి చేరుకున్న వీరి ఆటోను వెనుక నుంచి కారు ఢీకొనడంతో ట్రక్కులో కూర్చొని ఉన్న పద్మకు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న ఏల్చూరు టోల్ ప్లాజా నామ్ హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి వెళ్లి,క్షతగాత్రురాలిని వైద్యం నిమిత్తం నరసరావుపేట ఆస్పత్రికి తరలించారు.

'మొంథా' ముందస్తు హెచ్చరికలు

విశాలాంధ్ర- చీమకుర్తి: విపత్తుల నిర్వహణ శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలను అనుసరించి చీమకుర్తి మండలంలో స్పెషలాఫీసర్ డీడీ మైన్స్ మరియు జియాలజీ ఆఫీసర్ రాజశేఖర్ చీమకుర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ లో మండల స్థాయి అధికారులతో మంథా తుఫాన్ గురించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ఆదివారం చర్చించారు. ఈ సమావేశంలో చీమకుర్తి మండలం పరిసర ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీచేసి,ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో చెరువులు ఉన్నట్లయితే చెరువు కట్టలు తెగేటువంటి వాటిని గుర్తించాలని, వాగులు వంకలగుండా ప్రయాణం చేసేటటువంటి ప్రాంతాలను గమనించి వాటినిండా ప్రయాణం చేయకుండా జాగ్రత్తలు వహించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాల్సిన భోజన వైద్య సదుపాయాలు కల్పించాలని, మండల పరిధిలో ఏవైనా సంఘటనలు జరిగిన వెంటనే మండల కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్: 9281034449 నెంబర్ కు కాల్ చేయాలని కాల్ చేసిన వెంటనే స్పందించాలని మండల స్థాయి అధికారులు అందరికీ మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ డి. బ్రహ్మయ్య, ఎంపీడీవో రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, మెడికల్ డిపార్ట్మెంట్ డాక్టర్ ఖాదర్ రసూల్, డాక్టర్ హరిణి, డాక్టర్ నవీన్ కుమార్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ డివిఎల్ నరసింహారావు, కే.శివాజీ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శాంతి ప్రియ, ఏఈ పీఆర్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నారకొండ నారాయణస్వామి సన్నిధిలో మన్నేపల్లి శ్రీనివాసులు పూజలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం నారకొండలో వెలసిన శ్రీ నారాయణస్వామి సన్నిధిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు గ్రంధి హేమ సుందరం, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పాలిశెట్టి సత్యం, రేనాటి వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదిస్తూ మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మన్నేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ నారకొండ శ్రీ నారాయణస్వామి సన్నిధి భక్తులకు ఆధ్యాత్మిక శాంతి ప్రసాదించే పవిత్ర క్షేత్రమని తెలిపారు.

మండల, పట్టణ తెలుగు యువత నూతన కమిటీ ఎన్నిక

నూతన తెలుగు యువత పట్టణ అధ్యక్షునిగా తోట చిన్న అభినందించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-సిఎస్పురం : మండల కేంద్రంలోని సి ఎస్ పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మండల తెలుగు యువత నూతన కమిటీ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కామనబోయిన వెంకటస్వామి ని మండల తెలుగు యువత అధ్యక్షునిగా అలాగే పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా తోట చిన్న, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా బోరిగర్ల కొండయ్య, ఉపాధ్యక్షులుగా బోయిన మాలకొండయ్య, వేంపాటి బాల కాశయ్య, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా ఇండ్ల శ్రీనివాసులు, కోటగిరి ప్రసాదు, కార్యదర్శులుగా అట్లూరి భార్గవ్, ఉర్లగంటి రమణయ్య, భువనేశ్వరం సురేష్ లను పార్టీ ఆదేశాల మేరకు బొబ్బూరి రమేష్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ, యువత పార్టీ బలోపేతానికి ముందుండి పనిచేయాలని, గ్రామీణ స్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు యువత కృషి చేయాలన్నారు. క్రొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను మండల టిడిపి నాయకులు పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెంకటస్వామి, తోట చిన్న మాట్లాడుతూ మాకు పదవి రావడానికి సహకరించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బొర్రాజు శ్రీనివాసులు (లాయర్) యన్ సి మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు బండారు వెంకటాద్రి, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జుల తిరుపతయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రేనాటి వెంకటేశ్వర్లు, మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, ఏఎంసీ డైరెక్టర్ బండారు వెంకటరమణ, యూనిట్ ఇన్చార్జ్ చావా చంద్రశేఖర్, కేతనబోయిన తిరుపతయ్య, పోకల మాల్యాద్రి, కేతనబోయిన పెద్దన్న, నాగరాజు, రుసుం షాను టిడిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మొంథా తుఫాను కారణంగా భైరవకోనకు పర్యాటకులు, భక్తులు రావద్దు

పామూరు సిఐ భీమా నాయక్

విశాలాంధ్ర-పామూరు : ప్రకాశం జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటకేంద్రమైన సిఎస్పురం మండలంలోని భైరవకోన కు తుఫాను కారణంగా భక్తులు, పర్యాటకులు రావద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ సూచించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భైరవకోన జలపాతం ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన అక్కడ స్నానం కొరకు దిగవద్దన్నారు. భైరవకోన వచ్చే దారిలో కల్వర్టు వద్ద నీరు అధికంగా ప్రవహిస్తుందని పర్యాటకులు, భక్తులు పోలీసు వారి విజ్ఞప్తిని గమనించి రేపు కార్తీక సోమవారం భైరవకోనకు రావద్దని భీమ నాయక్ కోరుచున్నారు.

ఆర్మీ మెమోరియల్ భవన నిర్మాణానికి రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని ఆకవీడు గ్రామంలో నిర్మించనున్న ఆర్మీ మెమోరియల్ భవన నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తన వంతు సహకారంగా రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. చోళ్ళవీడు గ్రామంలో వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేని మాజీ సైనికుల సంఘం సభ్యులు కలిసి ఆర్మీ మెమోరియల్ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే విరాళం ప్రకటించారు. ప్రభుత్వం నుండి కూడా సహకారం అందించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు గుమ్ముళ్ల అంకయ్య, సెక్రటరీ నీలి రామకృష్ణ, ట్రెజరర్ గువ్వా ఆంజనేయులు, మాజీ సైనికులు నిబ్బరగండ్ల రామచంద్రారెడ్డి, గువ్వా పిచ్చయ్య, లాజర్, కోట రామసుబ్బారెడ్డి, డేవిడ్, చిన్న అంకన్న తదితరులు పాల్గొన్నారు.

మొంథా తుఫాన్ పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల ప్రత్యేక అధికారి సిహెచ్ సువార్త అధ్యక్షతన మొంథా తుఫాన్ పై ముందస్తు జాగ్రత్త సమావేశం నిర్వహించారు. సువార్త మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన అత్యవసర సామాగ్రి సిద్ధంగా ఉంచాలని, రక్షణ కేంద్రాల పరిశుభ్రత తాగునీటి సరఫరా సూపర్ క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని, ఎమర్జెన్సీ కాంటాక్ట్ ఫోన్ నెంబర్లు అందరికీ అందుబాటులో ఉండాలని, తుఫాన్ పై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి భయాందోళనలు లేకుండా చూడాలని తెలిపారు. ఎంపీడీవో పి సుజాత మాట్లాడుతూ అధికారులు అందరూ సమయానికి హాజరై, తుఫాన్ నివారణ చర్యలలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎం శ్రావణి, ఎస్సై అనుక్, ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అనాధ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు

విశాలాంధ్ర -చీమకుర్తి: ప్రముఖ వైద్యులు డాక్టర్ జవహర్ గారి సతీమణి మాధవి పుట్టినరోజు అనాధ వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. వృద్ధాశ్రమాన్ని సందర్శించి బాగోగులు గురించి తెలుసుకొని తన భార్య మాధవి 68వ పుట్టినరోజుకు 68 వేల రూపాయలు ఆశ్రమానికి ఇవ్వటం జరిగింది. ప్రతి పుట్టినరోజుకు వెయ్యి రూపాయలు పెంచుకుంటూ ఇదేవిధంగా ఇస్తానని ఆశ్రమ నిర్వాహకులు ఖాదర్ భాషాకు మాట ఇచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ జవహర్ ని మాధవిని పూలమాలలతో సత్కరించారు. భాష మాట్లాడుతూ ఇప్పటికే రెండున్నర లక్షల రూపాయలు ఇచ్చారని ఆశ్రమానికి ప్రతినెలా తనవంతుగా సహాయం చేస్తానని ఇప్పటికి కూడా మాటిచ్చారని అన్ని విధాల ఆశ్రమ నిర్మాణం కొరకు తన వంతుగా సాయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో అనాధలు, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం పుష్కరాలకు వేణుగోపాల్ ఎంపిక

విశాలాంధ్ర-ముండ్లమూరు : తెలంగాణ రాష్ట్రంలోని శంషాబాద్ దగ్గర ముచ్చింతల్ వద్దగల స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రైతు నేస్తం పుష్కరా లను ఆదివారం ఉత్తమ రైతులకు ప్రధానం చేశారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా ముండ్లమూరు గ్రామంలో గల శ్రీ సాయిబాబా వెజిటబుల్ నర్సరీ అధినేత నల్లబోతు వేణు గోపాల్ ను నర్సరీ రంగంలో ఆయన అవలంబిస్తున్న ఆధునిక విధానాలను గుర్తించి రైతు నేస్తం పుష్కరాలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నల్లబోతు వేణుగోపాల్ అవార్డు అందుకున్నారు. దుశ్శాలువాతో, పూలమాలలతో వేణుగోపాల్ ను వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ నల్లబోతు వేణుగోపాల్ నర్సరీ రంగంలో నూతన ఆవిష్కరణలు ఆవిర్భవించి తనదైన శైలిలో రైతులు నమ్మకాన్ని చూరగొని ఆదర్శంగా నిలిచారన్నారు.

వాడపల్లి వెంకన్న సన్నిధిలో ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : కోనసీమ తిరుమలగా పిలవబడే వాడపల్లి వెంకన్న దేవస్థానమును కార్తీక మాసం సందర్భంగా ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు.

మానవత సంస్థ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన కంచర్ల మాలకొండయ్య కంటి చూపు కోల్పోయి ఆపరేషన్ చేయించుకొని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ మాలకొండయ్య పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి 5000 రూపాయలను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, ముఖ్య అతిథి కే.జానకి రామయ్య,అధ్యక్షులు వెండిదండి వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి తూదేడ్డి వెంకటేశ్వర రావు, ట్రెజరర్ మితికల నారాయణ, కన్వీనర్ తోట రమేష్.పి. తిరుపతి రెడ్డి, ఏం. ముసలయ్య, బి.ఎస్. రంగారెడ్డి,ముక్కు తిరుపతి రెడ్డి, పి.మాల్యాద్రి,సేగు కృష్ణయ్య, సాల్మన్ రాజు, అంజయ్య,వెంకటేశ్వర్లు, వై.వెంకట సుబ్బయ్య, జి.నరసింహం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపేక్షించం: తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల: ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తే ఉపేక్షించేది లేదని ప్రకాశం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు, జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెలిగండ్ల నందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కరోనా కష్టకాలంలో పేద ప్రజలను ఆదుకునేందుకు జగనన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువస్తే వాటిని ప్రైవేటుపరం చేసి లబ్ధి పొందేందుకుచూస్తున్నారని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 28వ తేదీ నియోజకవర్గ కేంద్రంలో వైసీపీ నిర్వహించనున్న ప్రజా ఉద్యమం ర్యాలీకి ప్రజలు, వైసీపీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి కనిగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడూరి అనిల్ బాబు, దాదా సోమయ్య, వెలిగండ్ల మండల బూత్ కన్వీనర్ ఆవుల తిరుపతి రెడ్డి, చిలకల నారాయణ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ మొరం వెంకటేశ్వర్ రెడ్డి, బూత్ కన్వీనర్ కేలం శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీందర్ రెడ్డి, బూత్ కన్వీనర్ పెరుగు తిరుపాలు, మండల పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీ ఆయన కోట వెంకట రంగయ్య మండల వైయస్సార్ నాయకులు బాలస్వామి రెడ్డి, కటికల అశోక్ ఎస్.కె కమల్ వలి దాదా సోమయ్య పగడాల చక్రి గజ్జల శివ గజ్జల నాగిరెడ్డి చిట్టి రవి సన్ను రమణయ్య కత్తెరం లక్ష్మీనారాయణ రెడ్డి మార్లాల సత్యనారాయణ రెడ్డి గోగు బాల కాశయ్య ఈర్ల వెంకట్రావు నందికోల మాలకొండయ్య తాతపూడి నాని తది తరులు పాల్గొన్నారు.

బట్టు సుధాకర్ రెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : సింగిల్ సొసైటీ అధ్యక్షుడు, మండల టిడిపి నాయకుడు బట్టు సుధాకర్ రెడ్డికి ఇటీవల భుజం ఎముక విరగడంతో కర్నూల్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను ఆదివారం తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దోర్నాల మండల తెదేపా అధ్యక్షుడు షేక్ మాబు, టీడీపీ నాయకులు సుబ్బా రత్నం, కొప్పుల వెంకట సుబ్బా రెడ్డి, వల్లభనేని కాశయ్య, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హారిక, దొడ్డ శేషాద్రి, ఒంటేరు రాఘవ, మండల టిడిపి నాయకులు ఉన్నారు.

నష్టనివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మార్కాపురం : మొంథా తుఫాన్ ప్రభావం వల్లే ఏ ఒక్కరికి నష్టం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎమ్ సత్యనారాయణ ఆదేశించారు. తుఫాన్ ప్రభావం వల్ల కలుగు నష్టా నివారణ చర్యల గురించి చర్చించేందుకు ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ భారీ వర్షాలు రానున్న నేపథ్యంలో ప్రజలను ఎప్పటికప్పుడు మేల్కొలుపుతూ మార్కాపురంలో మరియు గ్రామాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆస్తి నష్టం,పశు సంపద,ముఖ్యంగా ప్రాణ నష్టం జరుగకుండా చూడాలని ఆయన అధికారులను హెచ్చరించారు. విపత్తు గురించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమకు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ కె.చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ డి. నారాయణ రావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల: భారీ మొంథా తుఫాన్ నేపథ్యంలో వెలిగండ్ల తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ఎన్.వాసు ఆదివారం ప్రకటనల్లో తెలిపారు. రాబోయే మూడు రోజులలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలు, వాగులు దాటకూడదని హెచ్చరించారు. కంట్రోల్ రూమ్ నంబర్ 92810 34473 ఏర్పాటు చేసినట్లు తెలిపారు,ముఖ్యంగా రైతులు తమ పంటల ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని తెలిపారు. ఎటువంటి సమాచారానికైనా పైన ఉన్న నెంబర్ కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 28 వ తారీకున నియోజకవర్గ కేంద్రంలో జరిగే ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికను ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి బేస్తవారిపేటలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బండ్లమూడి వెంకట రాజయ్య, వైసీపీ మండల కన్వీనర్ ఆవుల శ్రీధర్ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు వెన్న భాస్కర్ రెడ్డి, ప్రచార విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున మండలంలోని ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు, తహశీల్దార్ ఎ. జితేంద్రలు పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావంపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథా తుఫాన్ ప్రభావం, తీసుకోవాల్సిన అత్యవసర చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్ వీ రవీంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సూచనల మేరకు ఆదివారం స్థానిక కార్యాలయంలో వైసీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, గంగసాని లక్ష్మి అధ్యక్షతన మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసే కోటి సంతకాల ప్రజా ఉద్యమం ర్యాలీ సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 4న కనిగిరిలో జరిగే ర్యాలీలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ భాష, జొన్నలగడ్డ గోవిందయ్య, కో ఆప్షన్ నాయిబ్ రసూల్, తుపాకు ఆంజనేయులు రెడ్డి, షేక్ గయాజ్, ఏలికి అచ్చయ్య, రేగలగడ్డ నాగరాజు, అనంతరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు, రమేష్‌లకు ఘనసన్మానం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంచికల చిన్న కోటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ సెక్రటరీ దాసరి రమేష్‌లను ఆదివారం ఎస్సీ సెల్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, ఖమ్మం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డిల ఆధ్వర్యంలో వైసీపీని బలోపేతం చేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రత్న ముక్కర శామ్యూల్ శేఖర్, వేల్పుల ప్రభుదాస్, టైలర్స్ సంఘం మాజీ అధ్యక్షులు పిల్లి చిన్న దార్ల రాజు ఏడుకొండలు పిల్లి బాల నరసయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

వృద్ధాశ్రమంలో మాధవి పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-చీమ కుర్తి: ప్రముఖ వైద్యులు డాక్టర్ జవహర్ సతీమణి మాధవి పుట్టినరోజు అనాథ వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. వృద్ధాశ్రమాన్ని సందర్శించి బాగోగులు గురించి తెలుసుకొని తన భార్య మాధవి 68వ పుట్టినరోజుకు 68 వేల రూపాయలు ఆశ్రమానికి ఇవ్వటం జరిగింది. ప్రతి పుట్టినరోజుకు వెయ్యి రూపాయలు పెంచుకుంటూ ఇదేవిధంగా ఇస్తానని ఆశ్రమ నిర్వాహకులు ఖాదర్ భాషాకు మాట ఇచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ జవహార్ ని మాధవిని పూలమాలతో సత్కరించారు. భాష మాట్లాడుతూ ఇప్పటికే రెండున్నర లక్షల రూపాయలు ఇచ్చారని ఆశ్రమానికి ప్రతినెలా తనవంతుగా సహాయం చేస్తానని ఇప్పటికి కూడా మాటిచ్చారని అన్ని విధాల ఆశ్రమ నిర్మాణం కొరకు తన వంతుగా సాయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో అనాథలు, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు సిద్ధం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నాగులుప్పలపాడు మండల పరిధిలో యాక్షన్ ప్లాన్ రూపొందించి ముందస్తు చర్యలు తీసుకొనేందుకు ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైక్లోన్ స్పెషల్ ఆఫీసర్, డ్వామా పీడీ గంగవరపు.జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలని తెలిపారు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్రంలో మొంథ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం అన్ని శాఖల అధికారులతో తుఫాను ప్రభావం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సిహెచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో తుఫాను ప్రభావంతో ఆదివారం అర్ధరాత్రి నుండి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు రాత్రి సమయాలలో వాగులు వంకలు పొంగి అవకాశం ఉన్నందున వాహనదారులను వెళ్లకుండా నిలువరించాలన్నారు. ప్రతి గ్రామంలో మైకుల ద్వారా చెప్పించాలని, దండోరా వేయించాలని అధికారులకు తెలియజేశారు. వాగు, బ్రిడ్జిలపై నీళ్లు పొంగే అవకాశం ఉన్నందున బ్రిడ్జిల వద్ద కాపలాగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

నారాయణస్వామి సన్నిధిలో టిడిపి నాయకులు

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలో ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆది వారం టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్ కుటుంబ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ, చావా సుబ్బయ్య, మారెళ్ల రవి కుమార్, మన్నేపల్లి సురేష్, సంగిశెట్టి రమేష్ స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ గోత్రనామాలతో పూజలు నిర్వహించి, స్వామివారి శేష వస్త్రాలతో నాయకులను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన మహానైవేద్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

గరికమిట్ట కోదండరామస్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర- చీమకుర్తి: చీమకుర్తి మున్సిపాలిటీ 20వ వార్డు గరికి మిట్ట శ్రీ కోదండ రామస్వామి మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మరియు సంతనూతలపాడు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మెరుగ నాగార్జున,20వ వార్డు కౌన్సిలర్ గంగిరెడ్డి ఇందిరా సుందర్ రామిరెడ్డి,గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి,వాకా కోటిరెడ్డి, మారం శ్రీనివాస్ రెడ్డి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొని వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

పోలీస్ స్టేషన్‌ను సీఐ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పిసిపల్లి : పీసీపల్లి పోలీసు స్టేషన్‌ను కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే ఆ సమాచారాన్ని ఎస్ హెచ్ ఓ కి చేరవేయాలన్నారు విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై జి కోటయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.